అల్ షిఫాలో పురుషుల దినోత్సవం

ప్రజాశక్తి - కడప అర్బన్

అల్‌షిఫా మానసిక వికలాంగుల పురావాస కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అల్ షిఫా వ్యవస్థాపకులు మహమ్మద్ రఫీ కేక్ కట్ చేశారు. వచ్చిన అతిథులు ఆయన్ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటున్నటువంటి మానసిక దివ్యంగా పిల్లల మధ్య ప్రతి సంవత్సరం అంతర్జాతీయ పురుషుల దినోత్సవం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పురుషుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పర్వీన్ నాజ్, పద్మజా, తేజస్విని, మల్లేశ్వరి పాల్గొన్నారు.

రఫీని సన్మానిస్తున్న అతిథులు

మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు, హాజరైన రైతులు

మహిళా రైతు సమస్యను వింటున్న సిఎం

'సీమ'కు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

పూల తోటను సందర్శిస్తున్న ముఖ్యమంత్రి

- రైతులు ఆంట్రప్రెన్యూర్స్‌గా తయారు కావాలి
- సర్వరాయసాగర్‌ను పూర్తి చేస్తాం
- వైసిపి విధ్వంసక, అరాచక పాలనకు టిడిపితో చెక్
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

సిఎం చంద్రబాబుకు గొర్రెపిల్లను అందిస్తున్న యువ రైతు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఈ ఏడాదిలోనే సర్వరాయసాగర్ రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం చిన్నదాసరిపల్లిలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, గ్రోమోర్ ఎరువుల దుకాణ పరిశీలన, పంటల పరిశీలన, కార్యకర్తల సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాతపద్ధతుల ద్వారా వ్యవసాయ చేయడం తగదన్నారు. నీటి భద్రతను కలిగి ఉండడం, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, వ్యవసాయాధారిత పరిశ్రమలు, ఆధునిక టెక్నాలజీ వంటి పంచ సూత్రాల ఆధారంగా ముందుకెళ్తేనే లబ్ధి చేకూరుతుందని చెప్పారు. జిల్లాలో నీటి కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీమలో గతేడాది తొమ్మిది మీటర్లలో నీళ్లు ఉన్నాయని, ఈ ఏడాది ఏడు మీటర్లకు చేరుకున్నాయని, నంద్యాలలో నాలుగు మీటర్లలోనే ఉన్నాయని తెలిపారు. వర్షపు సీజన్‌లో ఎనిమిది మీటర్లలో ఉండగా, ప్రస్తుతం మూడు మీటర్లలో ఉన్నాయని, మధ్యలోని ఐదు మీటర్ల లోతు నీటిని మాత్రమే వినియోగిం చుకోవాలని తెలిపారు. శాస్త్రీయత ఆధారంగా ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయాలన్నారు. రాష్ట్రంలో గాలి నాణ్యత, తెగులు ప్రయాణం, పంటలపై ప్రభావం, ఏమేరకు ఉందనే అంశంపై 42 పారా మీటర్ల ద్వారా పరిశీలిస్తున్నామని తెలిపారు. డిసైట్ యాప్, డి-కృషి యాప్‌ల ద్వారా నాణ్యతను విశ్లేషిస్తున్నామని చెప్పారు. రాయలసీమ హార్టీ, గ్రీన్‌ఎనర్జీ హబ్‌గా మారుతోందన్నారు. రాయలసీమలోని 18 రకాల పండ్లను ప్రపంచానికి తినిపిస్తానని తెలిపారు. రూ.13 వేల కోట్లతో రాయలసీమకు ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. టేబుల్ వెరైటీ, ప్రాసెసింగ్ వెరైటీలు ఇస్తామని చెప్పారు. ప్రీ హార్వెస్టింగ్, కోల్డ్‌చైన్ లింక్ ద్వారా మార్కెట్‌ను విశ్లేషణ చేసే మెకానిజాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఢిల్లీ, బోపాల్ వంటి ప్రాంతాలకు తరలించడానికి లాజిస్టిక్ వర్కవుట్ చేస్తామని తెలిపారు. రైతులు ఆంట్రప్రెన్యూర్స్‌గా తయారు కావాలన్నారు. రాష్ట్రంలో పాలు, మాంసం ఉత్పత్తులకు అధిక ఆదాయం లభిస్తోందన్నారు. హార్టీ, ఆక్వా, అగ్రికల్చర్ వరుస క్రమంలో ఉన్నాయని తెలిపారు. ఉల్లి, మామిడి, పొగాకు, కోకో పంటలకు సబ్సిడీ ఇచ్చామన్నారు. రైతు బజార్ల సంఖ్యను పెంచుతామని తెలిపారు. రాష్ట్రంలోని 175 ఎంఎస్‌ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తామన్నారు. రాయలసీమకు డ్రోన్‌సిటీ వస్తోందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, పుట్టపర్తికి స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్‌ఎనర్జీ, కొప్పర్తి పారిశ్రామిక వాడలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని రహదారులను ఉత్తమ రహదారులుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. వైసిపి విధ్వంసక, అరాచకపాలన రాకూడదంటే టిడిపిని ఆదరించాలని చెప్పారు. మీరు కొంచెంచే యూతనిస్తే ఆకాశమే హద్దుగా చేస్తానని హామీనిచ్చారు. రాష్ట్ర పున:నిర్మాణానికే టిడిపి, బిజెపి, జనసేన పొత్తు పెట్టుకున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 1,94,042 మంది రైతులకు రూ.141.37 కోట్లు అన్నదాత సుఖీభవ లబ్ధి చేకూరిందన్నారు. సర్వరాయసాగర్ ఫీల్డ్‌చానళ్లకు రూ.35 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమలాపురం నగర పంచాయతీని పంచాయతీగా మార్చాలని కోరారు. జిల్లాలోని హౌజ్‌హౌస్‌ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కలెక్టర్ సి.శ్రీధర్, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు, వ్యవసాయశాఖ జెడి చంద్రానాయక్, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు కిసాన్ మెగా చెక్కును అందజేస్తున్న ముఖ్యమంత్రి


రైతులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

నోటీసులు ఇవ్వడం అన్యాయం : సిపిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా సమస్యలు సృష్టిస్తామని పోలీసుల చేత పోలీస్ స్టేషన్ కు పిలిపించి నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామమోహన్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులను వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నోటీసులు అందజేశారు. అనంతరం రామమోహన్ మీడియాతో మాట్లాడుతూ నోటీసులు, అరె స్టులతో ఉద్యమాలను ఆపడం సాధ్యం కాదన్న విషయాన్ని సిఎం గుర్తించుకోవాలన్నారు. జిల్లాలో పది రోజుల్లోగా ఉక్కు పరిశ్రమ పనులను ప్రారంభిస్తామని మహానాడు సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రకటించారని, కానీ ఇప్పటి వరకు ఉక్కు పరిశ్రమ అతీగతి లేదని వాపోయారు. పోరుమామిళ్ల మండలంలోని తొమ్మిది గ్రామాల్లో 1200 ఎకరాల భూమి బ్రహ్మంసాగర్ నీటిలో మునుగుతోందని, ఆ సమస్యపై రైతులకు న్యాయం చేసేలా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఎర్రగుంట్ల మండలం వలసపల్లి గ్రామంలో జువారి సిమెంట్ యాజమాన్యం నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ కారణంగా అనేక ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, కొన్ని మిద్దెలు కూలిపోయాయని, రైతులు వేసిన పంటలు చేతికి రాకుండా పోవడం, అలాంటి వారి కుటుంబాలను ఆదుకునేందుకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కడప నగరంలోని చెర్లోపల్లి లేఔట్‌లో రహదారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహానాడు సందర్భంగా సమస్యను పరిష్కరిస్తామని ఆశించామని, కానీ ఇప్పటివరకు ఆ సమస్య పరిష్కరించలేదని వాపోయారు. మొంథా తుపాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ రైతులకు ఎలాంటి సహాయం అందించే స్థితిలో అధికార యంత్రాంగం లేదని, సిఎం చొరవచూపి న్యాయం చేసేలా పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. రిమ్స్‌లో 14 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులను పద్మావతి సంస్థ యాజ మాన్యం తొలగించిందని, వీరందరినీ విధుల్లోకి తీసుకునేలా చూడాలని కోరారు. కడప నగరంలో అభివృద్ధి అంతా కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని, శివారు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పోలీసుల చేత నోటీసులు ఇప్పించడం మీద ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంపై పెట్టాలని విజ్ఞప్తి చేశారు. పై సమ స్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్య లో పెద్ద ఎత్తున పోరాటాలను చేయాల్సి వస్తుందని హెచ్చరి ంచారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరి రెడ్డి, నగర కమిటీ సభ్యుడు చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సిపిఎం నాయకులకు నోటీసు అందజేస్తున్న వన్ టౌన్ సిఐ

ఫ్రీ హోల్డ్ నిషేధం ఎత్తివేతను

ఉపసంహరించుకోవాలి : వ్య.కా.స

ప్రజాశక్తి- కడప అర్బన్

దళితులు, బలహీనవర్గాల పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు రక్షణ కవచంగా ఉన్న 9/77 అసైన్డ్ చట్టాన్ని నవంబర్ 10న రాష్ట్ర మంత్రి వర్గం సవరణ చేసి అమ్మకాలు, కొనుగోలుపై ఉన్న ఫ్రీ హోల్డ్ నిషేధాన్ని ఎత్తివేయటం దుర్మార్గమని ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, అన్వేష్ అన్నారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 33 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశాయని చెప్పారు. ఇందులో సుమారు రూ.13 లక్షల ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ప్రభుత్వాలు తెలియజేశాయని తెలిపారు. సుమారు 7 లక్షల ఎకరాల వరకు గత ప్రభుత్వంలో అన్యూరులు చట్టబద్ధం చేసుకున్నారని చెప్పారు. ఈ భూములన్ని స్వాధీనం చేసుకుని పేదలకు తిరిగి ఇస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రకటించిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ భూములను అక్రమదారులకే కట్టబెట్టడానికి అసైన్ చట్టాన్ని సవరించటం అంటే దళితులు, పేదలకు తీవ్ర అన్యా యం చేసిన వాళ్లుగా మిగిలిపోతారన్నారు. రాష్ట్రంలో భూ పంపిణీ అమలు చేస్తామని వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పరిశ్ర మలకు దళితులు, పేదల అసైన్ భూములు 99 సంవత్సరాలకు లీజుకు ఇస్తున్నట్లు ప్రకటించటం సరైంది కాదన్నారు. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా, ఎన్ని మాటలు చెప్పినా పేదరిక నిర్మూలన కాలేదన్నారు. ఫ్రీహోల్డ్ నిషేధాన్ని యథా విధిగా ఉంచాలని ఈనెల 27న విజయవాడ సిసిఎల్ కార్యాల యం ఎదుట ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర ధర్నాకు జిల్లాలోని అసైన్డ్ భూములు కలిగిన వారందరూ పాల్గొనాలని తెలిపారు.

అడ్వెంచర్ శిబిరానికి వాలంటీర్లు

ప్రజాశక్తి - కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని జాతీయ సేవా పథకం వాలంటీర్లు హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలి అడ్వెంచర్ క్యాంపునకు బుధవారం బయలుదేరి వెళ్లారు. వైవీయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.ఎన్. వెంకటరామిరెడ్డి కడప రైల్వే స్టేషన్‌కు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అడ్వెంచర్ క్యాంపులో అద్వితీయమైన పాత్రను పోషించి విద్యాలయానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ అడ్వెంచర్ క్యాంపునకు కంటింజెంట్ లీడర్‌గా యోగివేమన విశ్వవిద్యా లయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.లలితా వ్యవహరిస్తున్నారు. వైవీయూ పీజీ కళాశాల, పులివెందుల, ప్రభుత్వ మహిళా కళాశాల, కడప ఆర్ట్స్ కళాశాల, ఎస్‌కెఆర్అండ్ ఎస్‌కెఆర్ మహిళా డిగ్రీ కళాశాల, శ్రీహరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు పదిమంది బయలుదేరి వెళ్లారు. పది రోజులపాటు జరిగే అడ్వెంచర్ క్యాంపులో వీరి సాహసాలను ప్రదర్శించనున్నారు.

మహిళల రక్షణకు అనేక చట్టాలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : మహిళలకు అనేక చట్టాలున్నాయని వన్ స్టాప్ సఖి సెంటర్ సైకాలజిస్ట్ సునీత పేర్కొన్నారు. బుధవారం 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా మహిళా దినోత్సవం నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు. బ్లైండ్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న ఆయేషా ప్రార్థన గీతంతో ప్రారభించారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా సభాధ్యక్షులు సి.మంజులవాణి వ్యవహరించారు. సైకాలజిస్ట్ మాట్లాడుతూ సమాజంలో మహిళా భద్రత, ఫోక్సో చట్టం ప్రాముఖ్యత, బాలికలు ఎదుర్కొనే మానసిక శారీరక వేధింపుల పట్ల ముఖ్యంగా మహిళలు జాగ్రతలు తెలుసుకోవాల్సిన అవసరముందని చెప్పారు. రిటైర్డ్ సిఐ శాంతమ్మ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, గృహ హింస చట్టలపై అవగహన కల్పించి బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్ర్యంగా ఎదగడం ఎంత ముఖ్యమో వారికి తల్లిదండ్రులు వివరించాలన్నారు. విద్యార్థినులకు బాలికల రక్షణ, సమాజంలో మహిళల భద్రత, రీల్స్, సెల్ ఫోన్ వాడుకోవడం వల్ల నష్టాలు, చిన్న వయస్సులో జరిగే వివాహాలు వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- కాశినాయన : రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 12వ పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎస్‌టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఇటీవల ఒక డిఎ మాత్రమే ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పట్టీ పట్టనట్లుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, వెంటనే 12వ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్ అయినటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు త్వరగా ఇవ్వాలని, భోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - గోపవరం : మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో రాష్ట్ర గోకుల్ మిషన్ సౌజన్యంతో బుధవారం ఉచిత పశువైద్య, గర్భకోశ శిబిరం నిర్వహించారు. రాష్ట్ర పశుగణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ కృష్ణవేణి ప్రారంభించారు. శిబిరానికి శ్రీనివాసపురం సహా పరిసర గ్రామాల రైతులు విస్తృతంగా హాజరయ్యారు. వందలాది పశువులను శిబిరానికి తీసుకొచ్చిన రైతులకు గర్భకోశ పరిశీలన, నట్టల నివారణ మందుల వినియోగం, సాధారణ వైద్య సేవలు వంటి చికిత్సలను పశువైద్య బృందం అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి శిబిరాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నరసింహారెడ్డి, ఎం. నిత్యపూజయ్య, ఎహెచ్ఎలైన శివ, రమేష్ పాల్గొన్నారు.

నిర్బంధాలు, నోటీసులు తప్ప

ప్రయోజనం శూన్యం : డివైఎఫ్‌ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటనలో నోటీసులు, నిర్బంధాలు తప్ప జిల్లాకు ఎటువంటి ప్రయోజనం లేదని డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్బంధాలు, నోటీసులతో ప్రజా ఉద్యమాలను ఆపాలని ప్రభుత్వం అనుకోవడం అవివేకమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కడపలో మహానాడు వేదికగా ఘనంగా కడప జిల్లాకు వరాల జల్లు కురిపించారని, ఇన్ని రోజులైనా హామీలు అమలుకు నోచుకోలేదని తెలిపారు. ముఖ్యంగా కడప ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని, కానీ ఒక్క ఇటుక కూడా ఇప్పటివరకు పేర్చలేదని పేర్కొన్నారు. ఇక్కడి యువత ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయ నందుకు ప్రశ్నిస్తారని ఇలా నోటీసులు ఇవ్వడం ఘోరమని తెలిపారు. గత ప్రభుత్వం ఇలాగే నోటీసులు, నిర్బంధాలతో ప్రజాగ్రహం చవిచూసిందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు.

డ్రైయినేజీ సమస్యను తక్షణం పరిష్కరించండి

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరంలోని 1వ డివిజన్‌లో ఉన్న పాత కడప దళితవాడలో డ్రెయినేజీ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు చేపట్టాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ విజ్ఞప్తి చేశారు. బుధవారం పాత కడప దళితవాడలో పర్యటించిన అనంతరం అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాసులు రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పాత కడప దళిత వాడలో డ్రెయినేజీ సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి నిర్దిష్ట ప్రతిపాదన తయారుచేసి కార్పొరేషన్ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రెయినేజీ కాలువ నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించి పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నరసింహ, హరి, శివ, స్థానిక నాయకులు చెన్నయ్య, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వెంకట లోకేష్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం మైక్రో బయాలజీ స్కాలర్ తమ్మన వెంకట లోకేష్‌కు వైవీయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఆయన జంతు శాస్త్ర శాఖ సహ ఆచార్యులు ఎన్.వెంకటరామిరెడ్డి పర్యవేక్షణలో 'తీవ్రమైన ఊపిరితిత్తుల గాయానికి చికిత్సగా పెరాక్సిసోమ్ ప్రోలిఫెరేటర్-యాక్టివేటెడ్ రిసెప్టర్ గామాను లక్ష్యంగా చేసుకున్న సహజ ఉత్పత్తులు (న్యాచురల్ ప్రొడక్ట్స్ టార్గెటింగ్ పెరాక్సిజోమ్ ప్రోలిపిరేటర్ -యాక్టివేటెడ్ రిసెప్ట్ గామా అజ్ ఏ థెరపి ఫర్ క్యూట్ లంగ్ ఇంజూరి)' అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు.

అంధుల ఉన్నత పాఠశాలకు అరుదైన గౌరవం

ప్రజాశక్తి-కడప అర్బన్ : జిల్లా స్థాయి గ్రంధిలయ వారోత్సవాలలో భాగంగా జరిగిన జాతీయ మహిళా దినోత్సవ లలో భాగంగా ప్రార్థన, స్త్రీ గొప్పదనం గురించి పాడిన అంశుల ఉన్నత పాఠశాల విద్యార్థిని నాజియ తబస్సుంను ఘనంగా శాలువాతో సత్కరించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న, ఎస్కార్ట్‌గా వ్యవహరించిన డిఎన్ఒ వేపారాల ఎబెనైజర్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేలా కృషి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని

ప్రజాశక్తి - కడప

డిసెంబర్ 13న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని అన్నారు. బుధవారం జిల్లా కోర్టులోని న్యాయ సేవాసదన్లు ముందస్తు జాతీయలోక్ ఆదాలత్ సమావేశాన్ని ఫిజికల్ వర్చువల్ పద్ధతిలో కడప జిల్లా వ్యాప్తంగా న్యాయమూర్తులతో నిర్వహించారు. జాతీయా లోక్ అదాలత్‌లో రాజీకాగల కేసుల గురించి కోర్టుల వారీగా చర్చించారు. అనంతరం వర్చువల్ పద్ధతిలో ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాదులతో, పిటీషనర్ ఎంవిఐపి అడ్వకేట్లతో, చిట్‌ఫండ్ కంపెనీ ప్రతినిధులతో, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి, ఇన్‌ఛార్జి ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్ కుమార్, కడప నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీనబాబు, కడప 7వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. రమేష్ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, కడప, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భార్గవి, మొబైల్ కోర్టు జడ్జి ఆశ ప్రియ, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి.విజయలక్ష్మి, కడప ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం. రేష్మ, కడప రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.ఈశ్వర్ వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

చెరువును తలపిస్తున్న శ్మశానవాటిక

ప్రజాశక్తి - బద్వేలు

పట్టణంలోని శ్మశాన వాటిక చెరువును తలపిస్తుందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పేర్కొన్నారు. బుధవారం డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నెల్లూరు రోడ్డులోని హిందూ శ్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు పురపాలక సంఘం దినది నాభివృద్ధి చెందుతూ కాలజ్ఞాని బ్రహ్మంగారు చెప్పినట్టు బద్వేలు బస్తీగా రూపాంతరం చెందుతోందన్నారు. నానాటికి పెరుగుతున్నప్పటికీ జనాభాకు అనుగుణంగా శ్మశాన వాటకలు లేవని, ప్రస్తుతం ఉన్న వాటి పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని పేర్కొన్కానరు. కనీస మౌలిక వసతులు కూడా లేవని, చనిపోయిన వ్యక్తి చివరి మజిలీకి కూడా బంధువులు అనేక అవస్థలు పడి అంత్యక్రియలు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడిందని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో ఏ శ్మశానం లోనూ కర్మకాండలు నిర్వహించు కునడానికి స్నానాలు చేయడానికి సరైన వసతి లేదని పేర్కొన్నారు. శ్మశానాలు కంపచెట్లతో నిండి ఉన్నాయని చెప్పారు. మున్సిపల్ అధికార పాలకవర్గాలు శ్మశాన వాటికలు పూర్తిగా విస్మరించాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు శ్మశాన వాటికల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు శాశ్వతమైన చర్యలను చేపట్టాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ షరీఫ్, కార్యదర్శి షేక్ ఆదిల్, రూరల్ కార్యదర్శి ఎం. ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. ప్రవీణ్ కుమార్, సి. సుధాకర్, పట్టణ నాయకులు ప్రసాద్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

శ్మశానంలో నిల్వ నీటిని చూపుతున్న డివైఎఫ్ఐ నాయకులు

గ్రామసభలో మాట్లాడుతున్న కార్యదర్శి చరణ్‌కుమార్

ఆస్తులపై హక్కులు కల్పించడమే 'స్వామిత్వ' ఉద్దేశం

ప్రజాశక్తి - వేంపల్లె

స్వామిత్వ పథకం ద్వారా గ్రామ ఆస్తులపై స్పష్టమైన హక్కులు కల్పించనున్నట్లు నందిపల్లె పంచాయతీ కార్యదర్శి చరణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కత్తలూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని కత్తలూరు, నందిపల్లి, మిట్టపల్లి, తాటిమాకులపల్లి గ్రామాల్లో స్వామిత్వ పథకానికి సంబంధించి ప్రజలకు, రైతులకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల (అబాది) ఆస్తులపై స్పష్టమైన యజమానికి హక్కులు కల్పించేందుకు స్వామిత్వ పథకం ఒక సంస్కరణాత్మక అడుగు అన్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా గ్రామ భూభాగాన్ని ఖచ్చితంగా మ్యాప్ చేసి, ప్రతి గృహ యజమానికి హక్కుల రికార్డులను అందిస్తామన్నారు. గ్రామసభలో ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు, సవరణలు, సరిహద్దుల స్పష్టీకరణ వంటి అంశాలను సంబంధిత అధికారులకు నివేదిక రూపంలో అందజేస్తామన్నారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి వివాదాలు లేకుండా పూర్తిచేయడానికి ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కత్తలూరు పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

ఇందిరాగాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతిని బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ బాట వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని తులసిరెడ్డి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్రెడ్డి అలివేలమ్మ, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ, వినయ్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గొప్ప నాయకురాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌ఛార్జి పిఎండి నజీర్ కొనియాడారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె నిర్భయ నాయకత్వం నిర్ణయాత్మక దృక్పథం భారత దేశ పురోగతిపట్ల అచంచలమైన నిబద్ధతను గౌరవిస్తామన్నారు. కార్యక్రమంలో షేర్ మనోహర్ పాల్గొన్నారు.

కడప : మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ స్టేట్ అధ్యక్షుడు సాల్మన్ రాజు జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ స్టేట్ ఉపాధ్యక్షుడు మైనుద్దీన్, మైనార్టీ అధ్యక్షుడు ముబారక్ బాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ రఫ్, ఇన్‌ఛార్జులు హమీద్ , యూసఫ్ , సర్దార్ బాష, కరీం, సిద్ధిక్, దాసరి శ్రీనివాసులు, అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు సుభాన్‌బీ పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సునీత, పంచాయతీ సెక్రటరీ ప్రేమలత, గ్రంథాలయ అధికారి ఇబ్రహీం, హెల్త్ సూపర్‌వైజర్ జనార్ధన్, ఎన్.నాగరత్నమ్మ పాల్గొన్నారు.

గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారి శివశంకర్‌రెడ్డి తెలిపారు. శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతకు ఇందిరాగాంధీ ఆదర్శమన్నారు. ముఖ్యంగా మహిళలు ఆమెను చూసి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్నారు. ఖాళీ సమయాల్లో పుస్తక పఠణాన్ని అలవర్చుకోవాలన్నారు. బిడిసి రవి శంకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వేముల : వేముల గ్రంథాలయశాఖలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే 8,9,10 తరగతుల విద్యార్థులకు నేటి సమాజంలో గ్రంథాలయాలు వాటి ఆవశ్యకత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చిత్రలేఖన పోటీల్లో విజయం సాధించిన విజేతలకు, మ్యూజికల్ చైర్స్ విజేతలకు కూడా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి నారుబోయిన గంగాధర్ యాదవ్, జెడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు కె.వి నాగిరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు రాజశేఖర్, మహేశ్వర్ రెడ్డి, ఈశ్వరమ్మ, టీచర్ శ్రీనివాసులు, వలి, విద్యార్థులు పాల్గొన్నారు.

చాపాడు (మైదుకూరు) : ఇందిరా గాంధీని నేటి బాలికలు ఆదర్శంగా ఆదర్శంగా తీసుకోవాలని మైదుకూరు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాభవాని తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా 6వ రోజు మైదుకూరు శాఖా గ్రంధాలయ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాముడు, గ్రంథాలయ అధికారి మనోహర్ పాల్గొన్నారు.

23న ఉచిత కంటి వైద్య శిబిరం

రైల్వేకోడూరు : ఈనెల 23న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆస్పత్రి జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ముక్కా రూపానందరెడ్డి ఫౌం డేషన్ సాకారంతో పట్టణంలోని హెచ్ఎంఎం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. నిపుణుల సలహా ఉచిత కళ్లజోడు అందజేస్తారని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహి స్తామని కంటి చూపు సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సౌమ్యనాథస్వామి సన్నిధిలో ఎపిజిబి చైర్మన్

నందలూరు : నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న ఎపిగ్రామీణ బ్యాంక్ చైర్మన్ కె.ప్రమోద్‌కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో సౌమ్య నాథ సేవ ట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్న, ఎపిజిబి ఆర్ఎం సుశాంత్ కుమార్, నందలూరు బ్రాంచ్ మేనేజర్ కల్యాణి, ఫీల్డ్ ఆఫీసర్ జాహ్నవిదర్, అన్నదాన ట్రస్ట్ సభ్యులు చక్రాల సాయినాథ్, కుమార్, శ్రీనివాసులు, శివయ్య, వరదయ్య పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MAKKAPALEM JAMRUD SHAREEF, S/o Shaik Abdulla Sharieef,** resident of D.No.2/1043-1, Sri Harirao Street, Nagarajupet, Kadapa City, YSR Kadapa Dist., My name was wrongly entered as SHAIK JAMRUD BASHA in my passport instead of **MAKKAPALEM JAMRUD SHAREEF**. I declare that both SHAIK JAMRUD BASHA and **MAKKAPALEM JAMRUD SHAREEF** is one and myself only. Hance, I request the kind authorities to consider the same.

ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, పిచ్చిమొక్కలతో ఇక్కట్లు

ముళ్లపొదలు, విషపురుగులకు ఆవాసం - పేరుకున్న చెత్తాచెదారం - పట్టని అధికారులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలో ఖాళీ ప్లాట్లతో ప్రజలకు పాట్లు తప్పడం లేదు. ఇక్కడ పేరుకున్న చెత్తాచెదారం నుంచి దుర్వాసన వెదజల్లుతుండడంతో స్థానికులు అవస్థ పడుతున్నారు. పట్టణంలో చాలా చోట్ల ఖాళీ స్థలాల్లో ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు, గడ్డి పెరగడంతో విష పురుగులకు ఆవాసంగా మారాయి. ఇళ్ల మధ్య ఉన్న స్థలాల్లో చెత్త నిల్వలు పేరుకోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం వల్ల దోమలు ఎక్కువై ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని పరిసర ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కంటిపై కునుకు కరువు

పట్టణంలోని ఖాళీ స్థలాల్లో మురుగు నీరు చేరి దోమలకు నిలయంగా మారుతున్నాయి. రాత్రి, పగలు కంటిపై కునుకు లేకుండా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషపురుగులు ఖాళీస్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కల మధ్య చేరి భయాందోళనకు గురి చేస్తున్నాయని వాపోతున్నారు. విషపురుగులు ఇళ్లలోకి వస్తాయేమో నని భయంగా గడుపుతున్నారు. చాలా కాలంగా చెత్త, మురుగునీరు పేరుకు పో తున్నా అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పట్టని మున్సిపల్ అధికారులు

ఖాళీ స్థలాల్లో యజమానులకు పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని నోటీసులు ఇచ్చి వారిని హెచ్చరించాల్సి అవసరం ఎంతైనా ఉంది. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా ఖాళీ స్థల యజమానులకు అవగాహన కల్పించి, పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రింటర్లు పనిచేయక నిలిచిన సేవలు

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ-1,2 సచివాలయాల్లో బుధవారం ప్రింటర్లు, ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. వివిధ రకాల పత్రాల కోసం వచ్చిన విద్యార్థులు, రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయం-2లోని ప్రింటర్ ఆధార్ సేవలు, ఆధార్ క్యాంపుల కోసం వినియోగిస్తున్నట్లు సచివాలయం ఉద్యోగులు చెబుతున్నారు. సచివాలయం-1లో పత్రాలు ఇచ్చేందుకు 5రోజులుగా ప్రింటర్ పని చేయలేదని సిబ్బంది పేర్కొంటున్నారు. దాదాపు 5 రోజుల నుంచి ప్రింటర్లు పనిచేయక పోవడంతో సేవలు నిలిచిపోయి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. వివిధ పత్రాల కోసం వచ్చే ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం కావడంతో రైతులు, ప్రజలు, విద్యార్థులు వివిధ పత్రాల కోసం వస్తుంటారు. వెంటనే ప్రింటర్లు మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు కొనసాగిస్తామని డిప్యూటి ఎంపిడిఒ వీరభద్రుడు తెలిపారు.

1బి కోసం అవస్థలు : 1బి అడంగల్ కోసం ముద్దనూరు-1,2 సచివాయాల చుట్టూ తిరుగుతున్నా. ప్రింటర్లు పని చెయ్యలేదని.. మీ గ్రామంలోనే తీసుకోవాలి.. ఇక్కడ ఇవ్వలేమని సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. అధికారులు స్పందించి సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలి. **- సుబ్బారెడ్డి, రైతు, రాజులగురువాయపల్లె**

జమ్మలమడుగు వైసిపి పగ్గాలు పిఆర్‌కే

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు నియోజకవర్గ పగ్గాలు వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి (పిఆర్)కి కట్టబెడుతూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం ఆయనను నియమించింది. బుధవారం అధిష్టానం జమ్మలమడుగు నియోజకవర్గంపై బలంగా చర్చ జరిగినట్లు పట్టణంలో ఊహాగానాలు విని పిస్తున్నాయి. ఈ చర్చలో ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పగ్గాలు ఇచ్చేందుకు అధిష్టానం మొగ్గు చూపింది. అందుకు నియోజకవర్గంలోని జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం, ముద్ద నూరు, కొండాపురం, ఎర్రగుంట్ల మండలాల కార్యకర్తలు కూడా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికే నియోజకవర్గ బాధ్యతలు అప్పగించాలని చెప్పినట్లు సమాచారం. అందుకు కారణం.. 2024 జనరల్ ఎలక్షన్‌లో ప్రస్తుత కూటమి ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి చేతిలో సుధీర్‌రెడ్డి ఓడిపోయినప్పటి నుంచి ఇప్పటివరకు అధిష్టానం పిలుపునిచ్చిన ఏ కార్యక్రమాల్లో పాల్గొనక పోవ డమేనని తెలుస్తోంది. నియోజకవర్గం వైసిపి అధినేత జమ్మలమడుగు, మైలవరం, పెద్ద ముడియం మండలాలను ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డికి.. ముద్దనూరు, కొండా పురం, ఎర్రగుంట్ల మండలాలను మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి అప్పగించిన తర్వాత కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాల్లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో అక్కడి వైసిపి కార్యకర్తలు, నాయకులు మాజీ ఎమ్మెల్యేపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీని బతికించేందుకు కార్యకర్తలకు అండగా ఉండి అధినేత ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని చేయడంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ముందున్నారని, ఆ మేరకు ఆయనను నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ప్రకటించాలని అధిష్టానాన్ని కోరినట్లు పట్టణంలో ఊహాగానాలు వినబడుతున్నాయి. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండే వారికి అవకాశం ఇవ్వాలని, ఇన్‌ఛార్జి ప్రకటిస్తేనే పనిచేస్తాను లేకపోతే లేదన్నట్లు ఉండేవారికి బాధ్యతలు అప్పగించడం సరెంది కాదన్నట్లు మరికొందరు తమ వాదన విని పించినట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ రెండు మూడు రోజుల్లో అధికారికంగా వైసిపి అధిష్టానం నుంచి పి.రామసుబ్బారెడ్డికే బాధ్యతలు ప్రకటించే అవకాశం ఉంది.

కూటమి ప్రభుత్వం రైతుల పెన్నిధి



రెండవ విడత చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

కూటమి ప్రభుత్వం రైతుల పాలిట పెన్నిధి అని జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధి రెండవ విడతను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి రైతుకు రెండవ విడత అందాయని తెలిపారు. టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి, జనసేన కో-ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, ఎడి ఓ రామమోహన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మాట నిలుపుకున్న సిఎం చంద్రబాబు

- టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి

పులివెందుల రూరల్ : చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నేడు మాట నిలబెట్టుకుని రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ రెండో విడత నగదు జమ చేశారని పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ ఇస్త్రాలో బుధవారం అన్నదాత సుఖీభవ రెండో విడత కార్యక్రమాన్ని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించారు. బీటెక్ రవితోపాటు జడ్‌పిటిసి లత, తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లి మండల పరిశీలకులు రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా హాజరయ్యారు. ప్రభుత్వానికి అన్నదాతలను ఆదుకోవడంలో ప్రత్యేకశ్రద్ధ ఉందన్నారు. దేశంలోనే ఆదర్శమైన ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, శివశంకర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,రమేష్, ఓబులేష్, రాజు, అభిలాష్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది. ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట

ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పట్టణాభివృద్ధికి కృషి చేయాలని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు పురపాలక అధికారులకు సూచించారు. గురువారం కౌన్సిలర్లతో కలిసి అయన మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చమర్తిని పురపాలక కమిషనర్ శ్రీనివాసులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం స్వాగతం పలికారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, డ్రెయినేజీ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కూరగాయల మార్కెట్ సుందరీకరణ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎటువంటి కార్యక్రమాలను ఉపేక్షించే ప్రసక్తే లేదని, నిబంధనల మేర ప్రతి ఒక్కరు వ్యవహరించాలని, ట్రాఫిక్ నియంత్రణ, వ్యాపారస్తులు కూడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా మున్సిపల్ అధికారులు వ్యవహరించాలని కోరారు. మున్సిపల్ అధికారులు విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి.డాక్టర్ సి.సుధాకర్, కౌన్సిలర్లు తుపాకుల అశోక్, పసుపులేటి సుధాకర్, రాజేష్, గుణకల చిన్న, క్లస్టర్ ఇన్‌ఛార్జి కొల్లి రెడ్డయ్య, మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు, చిన్నయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

GENERAL PUBLIC NOTICE

Under instructions from my client Sri Shaik Mohammed yousuf son of Shaik Gafoor Saheb resiodent of D.No. 10/369, Bellam Manmdi Street, Kadapa Town, YSR Kadapa District, I give the General public notice.

While my client went to Bellam Mandi Street to a Xerox Ceneter situated in Almas peta Circle, Kadapa Town he lost the original Property documents bearing (1) Link document No. 621/1981, (2) 604/1999 dated 16-02-1999 (3) 5436/2015 dated 10/12/2015 stands in the name of my client. If anyone found the said document, inform either to my client or to his counsel's address as mentioned below within one week.

B. OBULESU, B.A., B.L.,
Advocate,
H.No. 45/85, Chemmumiahpeta, Kadapa. Mobile No. 83097 69833 & 98667 96002

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, SIDHOUT
O.S.NO.35/2023 & I.A.NO.264/2023

K.Narayana Reddy, S/o. Narayana Reddym Door No.3/25, Malakati palli Village, Vontimitta Mandal, Kadapa District.

...Plaintiff/Petitioner
In I.A.No.264/2023

Vs

K.Sanjeeva Reddy, S/o.K.Krishna Reddy, Mala kati palli Village, Vontimitta Mandal, Kadapa District.

...1st Respondent/1st Defendant
In I.A.No.264/2023

SUIT SUMMON AND NOTICE IN I..A.NO.264/2023.

Where-as the plaintiff filed the suit against the 1st defendant and 3 others for division of the suit schedule property and for permanent injunction and the said suit and I.A.No.264/2023 stands posted on 21-11-2025 at 10-30 A.M.for appearance of defendant/respondent before the above said Hon'ble Court and if the defendant/respondent fails to appear, the matter will be decided exparte.

K. KRISHNA MURTHY, B.A.,B.L.,
Advocate for Plaintiff,
KADAPA.
Cell: 8008229351.

IN THE COURT OF THE HON'BLE 2ND ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
I.A.NO: 473 OF 2025 IN
O.S.NO: 838 OF 2025

S.NASREEN TAJ, W/O SHAIK MOHAMMED GHOUSE, house wife,Muslim, #Door No: 51/14-2C, Ravindra Nagar, Kadapa City.

...Petitioner/Plaintiff

Vs

K.ANAND KUMAR, Son of K.Venkata Ramana, Hindu, # Door No: 53/81, Kumara Street, H/o Nabikota, Kadapa City.

...Respondent/Defendant

NOTICE TO RESPONDENT/DEFENDANT UNDER ORDER 38 RULE 5 C.P.C

Whereas the Petitioner/Plaintiff filed the suit against you being the Respondent/Defendant for recovery of debt due under the suit Pronote and filed I.A.NO: 473 OF 2025 IN O.S.NO: 838 OF 2025 for attachment before judgment in respect of it's schedule mentioned property and the said I.A. stands posted on 04.12.2025 for your due appearance. Therefore, you being the Respondent/ Defendant hereby instructed to appear before the Hon'ble Court either personally or through an Advocate failing which the matter will be decided as exparte against you.

//By the Order of Hon'ble Court//

S.MD.KHALEEL GHOUSE & P.ABBAS KHAN)
Advocate for the Petitioner/Plaintiff

మాట్లాడుతున్న టౌన్ బ్యాంక్ అధ్యక్షులు సుబ్బారెడ్డి

సామాన్యుడికి అందుబాటులో టౌన్ బ్యాంకు సేవలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

సామాన్యుడికి అందుబాటులో సేవలందించడం వల్ల వాణిజ్య బ్యాంకులతో పోటీపడి సహకార బ్యాంకులు అభివృద్ధి సాధిం చగలుగుతున్నాయని ప్రొద్దుటూరు సహకార బ్యాంకు అధ్యక్షులు బివి సుబ్బారెడ్డి తెలిపారు. ఆ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ టౌన్ బ్యాంకు ద్వారా తాము రూ.80 కోట్లు డిపాజిట్ రూపంలో సేకరించామన్నారు. రూ.63 కోట్లు చిరు వ్యాపారస్తులకు రుణాలను ఇచ్చామన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి వెంకటసుబ్బయ్య, డివిజనల్ సహకార శాఖ అధికారి సత్యానందం, జిల్లా సహకార శాఖ ఆడిట్ అధికారి బ్రహ్మానందరెడ్డి, సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

బస్టాండ్ సమస్యలపై డిఎంకు వినతిపత్రమిస్తున్న నాయకులు

ఆర్‌టిసి బస్టాండ్ సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - మైదుకూరు రూరల్

ఆర్‌టిసి బస్టాండ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎస్‌సి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విలియం కలమలమిట్ట స్థానిక డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. బస్టాండ్ పరిసరాల్లో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిపో పరిసరాల శుభ్రత, పార్కింగ్ సమస్యలు, కార్గో వాహనాల వల్ల కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. ప్రతిరోజూ సాయంత్రం వందల సంఖ్యలో ప్రయివేట్ వాహనాలు బస్టాండ్‌లోకి వస్తుండడం వల్ల బస్ డ్రైవర్లు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్గో పార్సిల్ రవాణా పేరుతో పెద్ద మూటలు, ఆకు కూరలు వంటి బరువైన సామగ్రిని లగ్జరీ బస్సుల పైభాగంలో అధిక లోడ్ చేస్తున్నారని పేర్కొన్నారు. బస్టాండ్ పరిసరాల శుభ్రత, మురుగునీటి సమస్యలు, ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాల గురించి సూచనలు చేశారు. ఎస్‌సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మున్నేళ్లి కనకరాజు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న కంటి నిపుణులు

కంటి పరీక్షలకు విశేష స్పందన

ప్రజాశక్తి - లింగాల

మండలంలోని కామసముద్రం పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. 50మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 20మందికి కంటి శస్త్రచికిత్సలు అవ సరమని ఎల్‌వి ప్రసాద్, వైఎస్ రాజారెడ్డి కంటి వైద్య సిబ్బంది పేర్కొన్నారు. వారికి ఉచితంగా తమ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సామజిక నేత్ర చికిత్సలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజ లకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రి టెక్నీషియన్ అనిల్‌కుమార్, నరేంద్ర, బాలకృష్ణ, కళ్యాణ్ బాబు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో ఇస్మాయిల్‌కు బంగారు పతకం

ప్రజాశక్తి-వీరబల్లి

కడప జిల్లా, బద్వేల్‌లోని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో జరిగిన యోగివేమన అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీల్లో బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో వీరబల్లిలోని దుగ్గనపల్లి కృష్ణారెడ్డి డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థి షేక్ ఇస్మాయిల్ బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. పతకంతో పాటు ప్రశంసాపత్రాన్ని విశ్వ విద్యాలయాల అధికారులు, నిర్వాహకుల చేత ఇస్మాయిల్ అందుకోవడం అభినందనీయమని కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తే ఉజ్వల భవిష్యత్ వుంటుందని తెలిపారు.

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT: KADAPA
O.S.No.1147 of 2022

Between:
R. Madhavi, Wife of R. Narayana Reddy, Hindu, Business, aged about 47 years, resident of 1/33-2, Chemmumiahpet, Kadapa City.

...Plaintiff

And

YERRAGUNTLA RAMA SUBBA REDDY, died LRs.
2. Yerraguntla Obul Reddy, Son of late Y. Rama Subba Reddy, aged about 32 years, Hindu, Business, resident of Mohan Residency, Plot No. 409, ITI Circle, Beside State Bank of India, Kadapa City and District.
3. Yerraguntla Srikanth Reddy, Son of late Y. Rama Subba Reddy, aged about 29 years, Hindu, Soft-ware, resident of D.No. 445/197-11, Balaji Nagar, Kadapa City and District.

... Defendant Nos.2 & 3.

I.A.No.854 of 2022 in O.S.No.1147 of 2022
NOTICE TO RESPONDENT Nos.2 & 3 / DEFENDANT Nos.2 & 3

Please take notice that the petitioner/plaintiff has filed the above I.A. against you for attachment of the properties mentioned in the schedule of the petition before judgment, case stands posted for your appearance either personally or through an advocate, at 10.30A.M. on 05.12.2025 before the said court and if you fail to appear, matter will be decided exparte.

SUIT SUMMON TO DEFENDANT NOS.2& 3

Please take summons that the plaintiff has filed the above suit against you for recovery of promissory amount and the suit stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 05.12.2025 before the said court and if you fail to appear, the matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A., B.L.,
Advocate for the Plaintiff, Kadapa.
Cell: 8500271919.